క్లుప్తంగా

కాంగ్రెస్ విజయానికి కష్టపడ్డ వారందరికి కృతజ్ఞతలు



మాట్లాడుతున్న కెఎల్‌ఎన్ ప్రసాద్

కోదాడ : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కెఎల్‌ఎన్ ప్రసాద్ అన్నారు. బుధవారం కోదాడలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు నియోజకవర్గాల్లోని గౌడ కులస్తులు తన పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారని చెప్పారు. అనంతరం పలువురు కెఎల్‌ఎన్ ప్రసాద్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాజాగౌడ్, పుల్లారావు, బద్రిగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అరవింద్‌గౌడ్, అంజయ్యగౌడ్, రామారావు, భూమా శ్రీనివాస్, చలిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు రికార్డుల పరిశీలన



పాఠశాలలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈఓ చత్రునాయక్

మఠంపల్లి : విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ చత్రునాయక్ సూచించారు. బుధవారం మండలం కేంద్రంలోని హైస్కూల్‌లో విద్యార్థుల హాజరు రికార్డులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలంలోని 12 జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉన్న బాలికలు 200 మంది, బాలురు 265 మంది విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం కీత శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఇంజమూరి చిరంజీవి, శ్రీమన్నారాయణ, శ్రీరాములు, జానకి, రాములు, వేణుగోపాల్, శారద, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి

నడిగూడెం : మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి సతీష్, ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఏఎస్‌ఐ జగన్నాథం, ఏపీఓ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించవద్దు

మోతె : మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోతె మండల రెవెన్యూ అధికారి ప్రకాష్‌రావు బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో, విద్యుత్ స్తంభాల వెంట నిల్చోవద్దని తెలిపారు. రైతులు పశువులను, గొర్రెలను, మేకలను బహిరంగ ప్రదేశాల్లో వదిలేయవద్దని తెలిపారు. వర్షం కురుస్తున్న సమయంలో ఇంటి ఆవరణాల్లో ఇనుప వస్తువులను తాకవద్దని, వాహనదారులు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని టార్పాలిన్ పట్టాలతో కప్పుకొని భద్ర పరచుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య తలెత్తితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

బీసీలకు మంత్రులుగా అవకాశం కల్పించాలి



మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు ఉపముఖ్యమంత్రి పదవి, మంత్రి వర్గంలో చోటు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎల్సోజు చంటిచారి, లింగయ్య, అశోక్, ఉపేందర్, మహేష్, తరుణ్, బ్రహ్మం, గణేష్, కిరణ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవలు మరువలేనివి



హుజూర్‌నగర్ : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మునగాల : నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కోదాడ : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిలుకూరు : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, నాయకులు



కోదాడఅర్బన్ : ఎల్ఐసీ కార్యాలయంలో..



కోదాడఅర్బన్ : నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష

కోదాడ : దేశపౌరులు స్వేచ్ఛగా జీవించడానికి, ప్రజాస్వామ్య విలువలతో కూడిన సమాన హక్కులను ప్రతిఒక్కరూ పొందడానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని కోదాడలో ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, కందుల కోటేశ్వరరావు, కాంపాటి శ్రీనివాస్, గంధం యాదగిరి, షాబుద్దీన్, కోళ్ల కోటిరెడ్డి, డేగ శ్రీధర్, కొండల్‌రెడ్డి, రజనీకాంత్, నిరంజన్‌రెడ్డి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోర్టు వద్ద ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి, కస్తాల శ్రవణ్, తన్నీరు మల్లికార్జున్, దొంతగాని శ్రీనివాస్, గల్లా వెంకటేశ్వర్లు, బచ్చలకూరి బాబు, బి.రామారావు, పోతుల జ్ఞానయ్య, రాజానాయక్, రవినాయక్, సైదులునాయక్, కె.పుల్లయ్య, ముక్కంటి, రవీంద్ర, బాబూరావు, హరీష్, మార్కు, రాములు, యోహాన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

మునగాల : మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం వివిధ వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు లంజేపల్లి శ్రీను మాదిగ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, నాయకులు పంది జాను, ఆనంద్, నరేందర్, ఆకాష్, జాన్, నెమ్మాది వెంకటేశ్వర్లు, మెర్ల శ్రీను, నెమ్మాది పవన్, రాజు, మహేష్, నరసింహారావు, జిల్లా జాను పాల్గొన్నారు.

గణపవరంలో..

మండలంలోని గణపవరంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అమరబోయిన మట్టయ్య యాదవ్, కేతిరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సూరేపల్లి రమేష్, బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి

చిలుకూరు : మండల వ్యాప్తంగా గల గ్రామాల్లో బుధవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చామకూరి మధు కోరారు. బుధవారం హుజూర్‌నగర్ మండలంలోని లక్కవరంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

కోదాడఅర్బన్ : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం కోదాడ పట్టణంలో వివిధ వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత ఎంపీపీ ఆఫీస్ ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ షఫీ, టీఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు, గంధం పాండు, చీమ శ్రీను, సుందర్‌బాబు, శ్రీను, రాంబాబు, కమాన్ ఏసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో..

కోదాడలోని మసీద్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు ఏపూరి రాజు మాదిగ, భూక్యా రవినాయక్‌లతో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపూరి గోపి మాదిగ, రాయల వెంకన్న, ఇరుగు శ్రీరాములు, గోపి తదితరుల పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసిన పార్టీ కాంగ్రెస్..

అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేసిన పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి అన్నారు. బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని బొడ్రాయి బజారులో అంబేద్కర్ విగ్రహానికి ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, షాబుద్దీన్, కోటిరెడ్డి, శ్రీధర్, రజనీకాంత్, బజాన్, బాగ్దాద్, దాదావలి, సైదిబాబు, దావాల్, గురుమూర్తి పాల్గొన్నారు.

ఎల్ఐసీ కార్యాలయంలో..

కోదాడలోని ఎల్ఐసీ కార్యాలయంలో అంబేద్కర్ బుధవారం వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ సీనియర్ మేనేజర్ భానుకుమార్ కార్యాలయ ఉద్యోగులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉద్యోగులు సంజీవయ్య, శ్యాంబాబు, జ్ఞానప్రకాష్, అమర్‌సింగ్, రమేష్, బాలకృష్ణ, ఆదినారాయణ, విజయ్‌శంకర్, కన్నయ్య, సువర్ణారాణి తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, నాయకులు కర్నాటి శ్రీధర్, శాంతయ్య, సాయిబాబా, పాతకొట్ల శ్రీనివాస్, ఏపూరి సుధీర్, దున్నా శ్రీనివాస్, యేసుబాబు, పందిటి క్రాంతికుమార్, విజయ్, సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం దళిత, బహుజనులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొర్ర మధుసుదన్, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు కాంపాటి వెంకన్న, పల్లెల పరివర్తన సొసైటీ నాయకులు పల్లెల లక్ష్మణ్, బొడ్డు సాలయ్య, పీడీఎస్‌యూ నాయకులు ఎల్.రాజు, నారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతిని బుధవారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొట్టె సైదేశ్వరరావు, శాగంరెడ్డి గోవిందరెడ్డి, త్రిపురం నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంతో పాటు మండలంలోని పొనుగోడు, కల్మలచెరువుతో పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకట్‌రెడ్డి, నాయకులు త్రిపురం అంజన్‌రెడ్డి, కడియం స్వప్న, జిలకర రామస్వామి, పిట్ట బాబు, నకిరేకంటి సైదులు, సువార్త, నకిరేకంటి రవి, సంజీవ, పవన్, విజయ్, విజయ, సీతారాంరెడ్డి, బచ్చలకూరి మట్టయ్య, కృష్ణారెడ్డి, సైదులు, కర్ణాకర్, రాంబాబు, భాగ్యరావు తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో..



మునగాల : గణపవరంలో..



హుజూర్‌నగర్‌రూరల్ : లక్కవరంలో..



కోదాడఅర్బన్ : నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు



కోదాడఅర్బన్ : నివాళులర్పిస్తున్న లక్ష్మీనారాయణరెడ్డి, రామారావు, తదితరులు



నడిగూడెం : నివాళులర్పిస్తున్న ఎంపీపీ జ్యోతి, తదితరులు



మేళ్లచెరువులో..

గోదాంను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార సంఘ గోదాంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం చైర్మన్ యరగాని శ్రీనివాస్ అన్నారు. బుధవారం గోదాంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం నిల్వ చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని గోదాంలో నిల్వ చేసుకోవచ్చని తెలిపారు. పీఏసీఎస్ కార్యాలయంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు రైతులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో సీఈఓ నరేందర్ రెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించాలి



ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న కాంప్లెక్స్ చైర్మన్ మంగమ్మ

అనంతగిరి : ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించాలని శాంతినగర్ స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ మంగమ్మ అన్నారు. బుధవారం మండలంలోని శాంతినగర్ జిల్లా పరిషత్ పాఠశాల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు బోధన, అభ్యాసన ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ్ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర పరిశోధక మండలి సరఫరా చేసిన పిరియడ్స్ ప్లాన్స్, కర దీపికలు, విద్యార్థులకు అందించిన వర్క్‌బుక్స్‌ను వినియోగించాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్‌లో చర్చించిన అంశాలను తరగతి గదుల్లో అమలు చేయాలన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ సెక్రటరీ ఓరుగంటి రంగారావు, రిసోర్స్ పర్సన్‌లు ఎండి హమీద్, కొండా శ్రీనివాసరావు, సీ ఆర్‌పీ హైమావతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు బుధవారం దాత మోహన్‌నాయుడు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 450 మాలధారులు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, బర్మావత్ సీతారాంసింగ్, గడ్డం సూర్యారెడ్డి, నాగరాజు, మాలధారులు ఉన్నారు.

ఉత్తమ్ గెలుపు విజయోత్సవం



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు అజీజ్ పాషా

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలవడంతో పట్టణంలోని 223 బూత్‌లో కాంగ్రెస్ నాయకులు బుధవారం విజయోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు అజీజ్ పాషా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం అజీజ్ పాషాను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్.సురేష్, వి.ఉదయ్‌వర్మ, ఆర్.నరేష్, నాగమణి, శేషుకుమారి, జరీనా, నాగమణి, మిన్నయ్య, నాగేశ్వరరావు, కె.నాగేంద్ర, ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్.జానయ్య, హసన్, మోహిన్, మాణిక్యమ్మ, శైలజ, స్వాతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నూతనకల్ : పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి రాములునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ హెచ్‌ఎంల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తరగతి గదుల్లోని విద్యార్థులను వ్యక్తిగతంగా పరిశీలించి వారిలో వెనకబడిన విద్యార్థులను గుర్తించాలని కోరారు. విద్యార్థులకు ప్రధానంగా చదవడం, రాయడంతో పాటు వివిధ సబ్జెక్టులపై అవగాహన పెంపొందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ముతవల్లిగా కలీముల్లాను కొనసాగిస్తూ ఉత్తర్వులు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని అశోక్‌నగర్‌లో గల మస్జీద్ అలిఫియ ముతవల్లిగా ఎండీ కలీముల్లాను కొనసాగిస్తూ మిర్యాలగూడ జూనియర్ సివిల్ కోర్టు నవంబర్ 28న తీర్పు వెలువరించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ.. కొంతమంది తనకు, మస్జీద్‌కు ఎలాంటి సంబంధం లేదంటూ మస్జీద్‌ను ఆక్రమించుకున్నారని, దీంతో తాను 2020 ఆగస్టు 13న కోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. కోర్టు ఇంజెక్షన్ ఆర్డర్ ఇవ్వడంతో తాను మస్జీద్‌కు వెళ్లగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట హాఫీజ్ ఇస్‌హాక్, మోహియోద్దీన్ తదితరులున్నారు.

నత్తనడకన పంచాయతీ భవన నిర్మాణం



బృందావనపురంలో నిలిచిపోయిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులు

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ పనులు గత ఐదేళ్లుగా నత్తనడకన జరుగుతున్నాయి. గ్రామంలో దాదాపు 40 ఏళ్ల నాటి గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో గ్రామ పంచాయతీ సిబ్బంది బిక్కుబిక్కుమంటూ ఆ పాతకాలం నాటి భవనంలోనే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో ఐదేళ్ల క్రితం జాతీయ ఉపాధి హామీ పథకం కింద నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం దాదాపు రూ.30 లక్షలు మంజూరు చేసింది. దీంతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. కానీ సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో మూడేళ్ల కిందట పనులు నిలిచిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోళ్లను వెంటనే పూర్తిచేయాలి

అర్వపల్లి : తుపాను ప్రభావంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నందున అధికారులు వెంటనే స్పందించి కొనుగోళ్ల ప్రక్రియను పూర్తిచేయాలని ఎంసీపీఐయూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తుపాను మూలంగా ధాన్యం తడిసి రైతులకు దెబ్బమీద దెబ్బలా మారిందన్నారు.

ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



పీఏసీఎస్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి సత్యం

అర్వపల్లి : మిచాంగ్ తుపాను ప్రభావంతో రైతులు ధాన్యం తడవకుండా పట్టాలు కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం అన్నారు. బుధవారం మండల పరిధిలోని తిమ్మాపురం, అడివెంల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. 17శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటాలు వేయించనున్నట్లు తెలిపారు. పీఏసీఎస్ సెంటర్ ఇన్‌చార్జి వెలుగూరి వెంకన్న, రైతులు నాగయ్య, పద్మ, చిర్రబోయిన వెంకన్న, లింగరాజు, అశోక్, లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

రోడ్డుపై నిలిచిన నీటిలో నిల్చొని నిరసన



చిలుకూరులో రోడ్డుపై నిలిచిన నీటిలో నిల్చొని నిరసన తెలుపుతున్న నాయకులు

చిలుకూరు : మండల కేంద్రంలోని దూదియాతండా వెళ్లే రోడ్డులో వాన నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో బుధవారం టీడీపీ నాయకులు రోడ్డుపై నిలిచిన నీటిల్లో నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై నీరు నిలుస్తున్న విషయాన్ని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్డా గురవయ్య, శ్రీమన్‌నారాయణ, అచ్చయ్య, సురేష్, వీరయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న బలరామకృష్ణ

చివ్వెంల(సూర్యాపేట) : మానవ అక్రమ రవాణాను అరికట్టడం ప్రతిఒక్కరి బాధ్యత అని హైదరాబాద్‌కు చెందిన ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ కె.బలరామకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఐలాపురంలో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతిపెద్ద నేరంగా పరిగణించబడుతుందన్నారు. ఉద్యోగం పేరుతో, సినిమాలో చాన్స్, ప్రేమ పేరుతో మహిళలను మోసం చేసి అక్రమంగా విదేశాలకు విక్రయిస్తున్నారని అన్నారు. మహిళలు ఈ విషయాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. సీనియర్ కోఆర్డినేటర్ సురేష్, ప్రిన్సిపల్ మంజుల, శివ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.